www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 01 జనవరి 2023
5
తూర్పుగోదావరి





కడియంలోని పల్లవెంకన్న నర్సరీలో విరులతో నూతన ఏడాదికి స్వాగతం

పూల రైతులకు నిరాశ

ప్రజాశక్తి - కడియం

ఏడాది చివర్లో అనుకున్న ధరలు పలకకపోవడంతో పూల రైతులు నిరాశ చెందారు. నూతన సంవత్సరం, ముక్కోటి ఏకాదశి



సందర్భంగా పూల ధరలు ఆకాశాన్నంటి నాలుగు డబ్బులు కళ్ల చూద్దామనుకున్న వారి ఆశలు అడియాశలయ్యాయి. ప్రతి ఏటా న్యూఇయర్, ముక్కోటి ఏకాదశి రోజుల్లో పూలకు మంచి డిమాండ్ ఉండేది. కాని ఊహించని విధంగా ఈ సారి కడియపులంక అంతరాష్ట్ర పూల మార్కెట్‌కు కొనుగోలుదారులు ముఖం చాటేశారు. స్థానికంగా పూల సాగు చేసే కడియం, ఆలమూరు, ఆత్రేయపురం మండలాల రైతులే గాక కర్నూలు, నంద్యాల, చిత్తూరు తదితర జిల్లాల నుంచి పూలను తీసుకొచ్చిన రైతులు దిగాలు చెందారు. కేజీ రూ. 200 పైబడి ఉండే చామంతి రకాన్ని బట్టి రూ.40 నుంచి రూ.100లే పలికింది. బంతి కూడా రూ.30 నుంచి రూ.50 మధ్యనే తచ్చాడింది. ఈ నూతన సంవత్సర వేడుకల కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులకు, పూల వ్యాపారులకు నిరాశ మిగిల్చింది. అసలే ఈ ఏడాది మూడుసార్లు వరదలు రావడం ఆ తర్వాత వర్షాలు వెంటాడంతో పూల రైతులు


బోసిపోయిన కడియపులంక పూలమార్కెట్

తీవ్రంగా నష్టపోయారు. నవంబర్ నెలలో రావాల్సిన పూల దిగుడులు డిసెంబరు చివర్లో రావడం, అప్పటికే ముహూర్తాలు అయిపోవడంతో రైతులకు నష్టాలే మిగిలాయి.



సమీక్షా సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

సిఎం పర్యటనపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమన్వయంతో పనిచేసి ముఖ్య మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. జనవరి 3న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన ఖరారు అయ్యిందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పెంపు పథకం ప్రారంభానికి జిల్లా వేదికగా నిలిచిందన్నారు. ఈ నేపథ్యంలో విధులను నిర్వర్తించడంలో అధికారులు, సిబ్బంది మధ్య సమన్వయం సాధించడం ముఖ్యం అన్నారు. గ్యాలరీ విధులను నిర్వర్తించడం కోసం ఆయా గ్యాలరీలకు సంబంధించి వాటర్ ప్యాకెట్లు, అల్పాహారం, అవసరమైతే ఒఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. బహిరంగ సభకొచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ ప్రణాళిక కచ్చితంగా అమలు చేయాలన్నారు. బస్సులకు సంబంధించి పార్కింగ్‌పై బస్సు ఇంచార్జిలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలన్నారు. ఆయా బస్సులకు సరిపడే ఆహార పదార్థాలను, వాటర్ బాటిల్స్ ముందస్తుగా అందించాలన్నారు. స్టేజ్ ఏర్పాట్లు, వేదికపై ఆహ్వానితుల ప్రొటోకాల్, స్టాల్స్ వద్ద ప్రదర్శనలకు సంబంధించిన సూచనలు చేశారు. జెసి తేజ్ భరత్ మాట్లాడుతూ ఇప్పటికే రూట్ మ్యాప్ వివరాలు ఆయా అధికారులకు తెలియజేశామన్నారు. సభకు వచ్చిన వారు సురక్షితంగా తిరిగి గమ్య స్థానాలకు చేరే వరకు బస్సు ఇంఛార్జిలదే భాధ్యత అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒలు ఎస్.మల్లిబాబు, ఎ.చైత్రవర్షిణి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


తహాశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

పింఛన్ల తొలగింపుపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిబంధనల పేరుతో సామాజిక పెన్షన్లు తొలగించొద్దంటూ శనివారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అనంతరం తహాశీల్దార్ జి.కనకరాజుకు నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తూరుగోపు వెంకటేశ్వరరావు మాట్లాడారు. నిబంధనల పేరుతో పింఛన్లను రద్దు చేయడం తగదన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పెన్షన్లు రద్దు చేసేందుకు నోటీసులు జారీ చేశారని, ప్రతి సచివాలయం పరిధిలో 20 నుంచి 30 వరకు పెన్షన్లు రద్దు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఒకవైపు పెన్షన్లు పెంచుతున్నట్లు ప్రకటించి, మరోవైపు నిబంధనల పేరుతో కుదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటువంటి చర్యలు పేదవాని నోటి వద్ద కూడు చెడగొట్టడమే అని విమర్శించారు. సంక్షేమ పాలనంటే ఇదేనా? అని ఎద్దేవా చేశారు. అధిక విద్యుత్ బిల్లులు, నాలుగు చక్రాల వాహనం కలిగి ఉండడం ఇలా అనేక రకాల నిబంధనలతో పెన్షన్లు రద్దుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు వీరవల్లి వెంకటసుబ్బారావు, కల్లుగీత కార్మికవర్గ సంఘం నాయకులు గుబ్బల వీరరాఘవులు, కెవిపిఎస్ నాయకులు రాయుడు సువర్ణరాజు, కౌలు రైతు సంఘం నాయకులు మాగాపు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలందేలా చూడాలి

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్, తాళ్లపూడి


కొవ్వూరు సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వనిత

కొవ్వూరు నియోజక వర్గంలోని కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లకు హోం మంత్రి తానేటి వనిత సూచించారు. శనివారం రోటరి క్లబ్‌లో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి వనిత పాల్గొని మాట్లాడారు. త్వరలో గహ వారధులను కూడా ఏర్పాటు చేసి ప్రజలకు మరింత పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామన్నారు. వారి వారి పరిధిలో ఉన్న కుటుంబాల వినతులు, సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. ఇందుకోసం అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. లబ్ధి దారుల ఎంపిక, సమస్యల పరిష్కారం లో కీలక పాత్ర పోషించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ భావన రత్నకుమారి, మాజీ చైర్మన్ కోడూరి శివరామకష్ణ, పసివేదల సొసైటీ అధ్యక్షులు మారిన రామకృష్ణ, మద్దూరు సొసైటీ అధ్యక్షులు తోట నారాయణ వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలో గల కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో వనిత పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జె.పోసిరాజు, జడ్‌పి వైస్ చైర్మన్ పి.శ్రీలేఖ, ఎఎంసి చైర్మన్ వి.శ్రీను, జిల్లా నాయకులు పి.శ్రీకష్ణదేవరాయులు, సర్పంచులు కె.పరశు రామారావు, జి.రాంబాబు, శివరామకష్ణ, టి.వెంకట్రావు పాల్గొన్నారు.

ఆర్యాపురం బ్యాంకు అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలోనే ఎంతో పేరెన్నికగన్న రాజమండ్రి ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంకును మరింత అభివృద్ధి చేయాలని ఎంపీ మార్గాని భరత్‌రామ్ విజ్ఞప్తి చేశారు. ఆర్యాపురం బ్యాంకుకు నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు ఎంపీ భరత్‌ను ఆయన కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తమని బ్యాంకు పాలకవర్గంలో నియమించినందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ భరత్‌ను దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ బ్యాంకును మరింత లాభాల బాటలో పయనింపజేసి, రాజమండ్రికి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలఅన్నారు. ఎంపీని సత్కరించిన వారిలో ఛైర్మన్ గిరజాల రామ తులసి, డైరెక్టర్లు పెంకే సురేష్, బిల్డర్ చిన్న, వేండ్రపాటి సురేష్, నక్కెళ్ళ బాబూరావు, బోయపాటి చిన్నబాబు, యాండ్ర ప్రసాద్, మార్గాని సురేష్, మజ్జి నూకరత్నం, పతివాడ రమేష్, రాయుడు గణేష్ ఉన్నారు. పాలకవర్గాన్ని ఎంపీ భరత్‌తో పాటు రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాస్ చంద్రబోస్, రుడా ఛైర్పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ రౌతు సూర్యప్రకాశరావు, పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, పలువురు వైసిపి నేతలు అభినందించారు.

బ్రిడ్జి కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో నేరుగా 2వ సంవత్సరంలో చేరేందుకు ఎస్‌బిటెట్ వారు నిర్వహించే ప్రవేశ అర్హత కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటిఐలో బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తున్నామని దీనికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఐటిఐల కన్వీనర్, ప్రిన్సిపల్ జివి.రమణరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఐటిఐలో రెండేళ్ల కోర్సు చదివి ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. ఈ కోర్సులో అభ్యర్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, గణితం, సంబంధిత ల్యాబ్ ప్రాక్టికల్స్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. జనవరి 9 నుంచి ఫిబ్రవరి 8వరకూ రాజమహేంద్రవరం ప్రభుత్వ ఐటిఐలో ఈ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఎంపిక పరీక్షలు ఫిబ్రవరి 12 నుంచి ఫిబ్రవరి 14 వరకూ ఉంటాయన్నారు. అభ్యర్థులు అన్ని సర్టిఫికెట్ల జిరాక్సులు, ఆధార్, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో తమ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

జాబ్ మేళాకు 78 మంది హాజరు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కలెక్టరేట్‌లోని వికాస ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 78 మంది హాజరయ్యారని వారిలో 17 మంది వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికయ్యారని కలెక్టర్ కె. మాధవీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఇతర శిక్షణా సంస్థల ద్వారా చేపట్టే శిక్షణా కార్యక్రమాల మరింతగా పెంచే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సచివాలయాల్లో నిరుద్యోగ యువత వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. శనివారం జరిగిన జాబ్ మేళాలో ఇండిగో ఎయిర్‌లైన్స్‌లో ఏడుగురు, టైర్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలో ఒకరు, ఎన్‌విహెచ్‌లో ఇద్దరు, ఎసి మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలో ఏడుగురు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. వికాస మేనేజర్ సత్యనారాయణ, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను వెలికితీసేందుకు బాలోత్సవం

లోగో ఆవిష్కరణలో పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యం, పరిశీలనాత్మకతను వెలికితీసేందుకు గోదావరి బాలోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ తెలిపారు. రాజమహేంద్రవరంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం 'గోదావరి బాలోత్సవం' లోగోను డిఇఒ ఎస్.అబ్రహాంతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సాబ్జీ మాట్లాడారు. నేటికాలంలో విద్యార్థులకు మేథోశ్రమ లేకపోవడం, సెల్ ఫోను, టివిలకు బానిసలుగా మారడంతో శారీరక రుగ్మతలకు లోనవుతున్నారన్నారు. ఇటువంటి సమయంలో విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు సామాజిక బాధ్యతగా గోదావరి బాలోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం నగరం, రాజమహేంద్రవరం గ్రామీణ మండలాలకు చెందిన విద్యార్థులకు 56 అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. లక్షలాది రూపాయలు ఖర్చుకాగల ఈ కార్యక్రమానికి నగరంలోని రాజకీయ ప్రముఖులు, డాక్టర్లు, ఇంజినీర్లు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు సహకారం అందించాలని ఆయన కోరారు. డిఇఒ అబ్రహాం మాట్లాడుతూ పిల్లలో దాగివున్న ప్రతిభను గుర్తించి దానిని వెలికితీసేందుకు సరియైన వేదికను ఇవ్వాలన్నారు. గోదావరి బాలోత్సవం కార్యక్రమానికి పూర్తి సహకారం ఉంటుందన్నారు. జిల్లాలోని పాఠశాల విద్యార్థులందరు ఈ కార్యక్రమంలో పాల్గొనొచ్చని తెలిపారు. అమరావతి బాలోత్సవం నిర్వాహకులు టి.క్రాంతికిరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొత్తగూడెంలో 25 ఏళ్లుగా చేపడుతున్న బాలోత్సవం స్ఫూర్తితో రాష్ట్రంలో అమరావతి, ఏలూరు, నెల్లూరు తాడేపల్లి, కాకినాడ, తిరుపతి వంటి ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరంలో నిర్వహించబోయే గోదావరి బాలోత్సవం కార్యక్రమ నిర్వహణకు త్వరలో ఆహ్వానసంఘం ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు పి.తులసి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం నిర్వహణ కమిటీ బాధ్యులు డాక్టర్ చైతన్య శేఖర్, పిఎస్ఎన్.రాజు, విజయగౌరీ, చిలుకూరి.శ్రీనివాస్, ఐ.సుబ్రహ్మణ్యం, మల్లికార్జునరావు, జార్జ్.ప్రసాద్, సాయిబాబా, కామేశ్వరశర్మ, అప్పారావు, సత్యదేవా, కాశీ.విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌సి సాబ్జీ, డిఇఒ అబ్రహాం తదితరులు

తప్పనిసరిగా ఇళ్లు నిర్మించుకోవాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లో లబ్ధిదారులు తప్పనిసరిగా ఇళ్లు నిర్మించుకోవాలని దమ్మెన్ను సర్పంచ్ గురజర్ల వీరవెంకటసత్యనారాయణ అన్నారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని దమ్మెన్ను గ్రామంలో ఆయన అధ్యక్షతన సచివాలయం వద్ద లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎఇ ఎం.విక్టర్‌బాబు మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న నిర్మాణ సామగ్రితో తమకు కేటాయించిన స్థలాల్లో కనీసం రెండు గదులు నిర్మించు కోవాలన్నారు. అధికారులు, సిబ్బంది లబ్ధిదారులు ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.లక్ష్మణ వెంకట్ కుమార్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ పోరాటం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతర పోరాటం చేస్తుందని, రానున్న కాలంలోనూ సామాజిక బాధ్యతగా సమస్యలపై పోరాడాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జి అన్నారు. ఎస్ఎఫ్ఐ తూర్పుగోదావరి జిల్లా క్యాలెండర్‌ను ఆర్ట్స్ కళాశాలలో ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణతో కలిసి ఆయన శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ విద్యార్థులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యారంగంలో వచ్చే సమస్యల పైన నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రన్సిపల్ కృష్ణ మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మంచి సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రాంబాబు, ఎన్.రాజా మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నిరంతరం విద్యార్థుల సమస్యలపై పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా విద్యార్థుల పక్షాన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, వీరబాబు, ఆర్ట్స్ కాలేజీ ఎస్ఎఫ్ఐ నాయకులు నిచ్చల్, గౌతమ్, గౌతమి, పావని విద్యార్థులు పాల్గొన్నారు.

చెరకు మద్దతు ధర రూ.3,500 ఇవ్వాలి

ప్రజాశక్తి - తాళ్లపూడి

చెరకు మద్దతు ధర రూ.3,500 పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరారు. మండలంలోని అన్నదేవరపేటలో కూచిపూడి వెంకట్రావు రైతుకు చెందిన చెరుకు తోటలో శనివారం అధికారులు పంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సహాయ గణాంక అధికారి జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ పంట కోత ప్రయోగంలో చెరకు దిగుబడి ఆశాజనకంగా ఉందని 45 టన్నుల దిగుబడి వచ్చినట్లుగా గుర్తించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు సతీష్, సుధీర్ రైతులు పాల్గొన్నారు.

సచివాలయంలో క్రిస్మస్ వేడుకలు

ధవళేశ్వరం : ధవళేశ్వరంలోని సచివాలయం-1లో క్రిస్మస్ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒ డి.సూరిబాబు పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. వాలంటీర్ మిరప మహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ప్రవీణ్ వెస్లీ, రాణి, పిల్లి బేబిమౌనిక సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పలువురికి జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలో పలు కుటుంబాలను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ శనివారం పరామర్శించారు. ఇటీవల ప్రమాదానికి గురైన రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన ఇనకొండ రాజు, అనారోగ్యానికి గురైన నవనాసి ఆదినారాయణలను పరామర్శించారు. వారి ఆరోగ్యంపై ఆరా తీశారు. అలాగే అగ్నిప్రమాదంలో గాయపడి రాంబో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొద్దిరెడ్డి సురేష్‌ను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన కాకర అప్పల నరసయ్యమ్మ, దాకారపు వెంకటేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వరరావుల కుటుంబాలను, భర్త మృతితో బాధపడుతున్న సర్పంచ్ దాసరి సింగరమ్మను పరామర్శించారు. మాతృవియోగానికి గురైన సీనియర్ రిపోర్టర్లు మద్దాల బ్రదర్స్‌ను, పాల తీర్థపు గని రాజు మతి చెందడంతో వారి కుటుంబాన్ని, మాతృ వియోగంతో బాధపడుతున్న పైలా శ్రీనివాసరావు కుటుంబాన్ని, పుత్ర వియోగంతో బాధపడుతున్న తంటికొండ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నెల్లి శ్రీను కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతులకు సంతాపం తెలిపారు. ఆయన వెంట మంగరౌతు రామకష్ణ, మారిశెట్టి భద్రం, పాలూరి బోసుబాబు, ఉంగరాల రాము, ఇ.అశోక్, గునిపే భరత్, దొడ్డ విజయ్, ఉంగరాల గణేష్, జి.శివప్రసాద్, పి.ప్రసాద్ తదితరులున్నారు.


బాధితులను పరామర్శిస్తున్న జ్యోతుల నెహ్రూ

వైద్య ఖర్చుల కోసం మానవత ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళ్లపూడి

విద్యా వైద్య ఆర్థిక అవసరాలు ఉన్న వారిని ఆదుకోవడం మానవతా ఆశయమని మండల శాఖ అధ్యక్షులు జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకోవడంతోపాటు అనారోగ్యంతో మంచానికే పరిమితమైన పెద్దేవం గ్రామానికి చెందిన మద్దాల కిట్టయ్యకు మానవతా శాఖ శనివారం రూ.5వేల ఆర్థిక సాయం అందించింది. మానవతా రీజనల్ చైర్మన్ వి.చంద్రయ్య మరో రూ.500, మండల శాఖ కార్యదర్శి ఎస్ సుబ్బారావు 25 కేజీల బియ్యం బాధితునికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాజశేఖర్, ఈశ్వరయ్య, బి.సూరయ్య, బి.రమాదేవి, బి.సాయి పాల్గొన్నారు.

నూతన సంవత్సర సందడి షురూ

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో నూతన సంవత్సరం సందడి నెలకొంది. రోడ్లపై షామియానాలతో పలావ్ సెంటర్లు వెలిశాయి. యువకులను, మందు బాబులను ఆకర్షించించడానికి యజమానులు వివిధ ఆఫర్లను సైతం పెట్టారు. యువతులు, మహిళలు ఇంటి వాకిళ్లను రంగులతో నింపేశారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ రంగవల్లులు వేశారు. బేకరీలు, స్వీట్ షాపులు వినియోగదారులతో కలకలలాడుతున్నాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీసులు ఆంక్షలు విధించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - బిక్కవోలు

మండలంలోని ఊలపల్లిలో రూ.65.30 లక్షలతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు అనపర్తి ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తిసూర్యనారాయణరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు-నేడు కార్యక్రమం ద్వారా కోట్లాది రూపాయలతో సర్కారు బడులను కార్పొరేట్ స్కూల్స్‌కు దీటుగా అభివృద్ధి చేశామన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు రొంగల పద్మావతి, ఎంపిపి కొవ్వూరి జ్యోతిర్మయి శేషకుమారి, వైసిపి మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ జి.విజయశేఖరరెడ్డి, వైస్ ఎంపిపి బుద్దాల కన్నారావు, పెంకె మంగాయమ్మ గోవిందు, సర్పంచ్ బండారు రమ్య, ఎంపిటిసి సభ్యులు బండారు శివ, పిఎంసి చైర్మన్ డి.భవాని పాల్గొన్నారు.

'స్వర్ణాంధ్ర'లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో శనివారం సాయంత్రం నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. ఆశ్రమం నిర్వాహకులు గుబ్బల రాంబాబు కేక్ కట్ చేసి వృద్ధులకు పంచారు. వద్ధులు, అనాథలు, అవసరార్ధుల సేవలో స్వర్ణాంధ్ర సేవా సంస్థ నూతన సంవత్సరంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు ఉన్ని దుస్తులను, సబ్బులు, పేస్టుల కిట్స్‌ను అందించారు. 25 ఏళ్లుగా స్వర్ణాంధ్ర సేవా సంస్థకు సహకరిస్తున్న దాతలకు, స్వర్ణాంధ్రతో కలిసి ప్రయాణం చేస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర మేనేజర్ హరికష్ణ, సిబ్బంది ప్రకాష్, రామకష్ణ ,భరత్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో బైబిల్ మిషన్ చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు హాజరయ్యారు. పాస్టర్ రెవ. ఎల్లే విజయరాజు ఆధ్వర్యంలో ఎంఎల్ఎను ఘనంగా సన్మానించారు. మాజీ ఎంఎల్‌ఎ జిఎస్.రావు ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఎంఎల్‌ఎ నాయుడు మాట్లాడారు. వైఎస్ఆర్ కాలనీ ప్రధాన రోడ్డు నిర్మాణంతో పాటు నేరుగా సింగవరం, ఎంవి.నగర్ వెళ్లేలా రోడ్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ వై.బాలరాజు, కన్వీనర్ ఎల్లే విజయరాజు, జి.మురళీకృష్ణ, రెవరెండ్ మద్దాల మహిమరావు, పాస్టర్ పి.శేఖర్ బాబు, వైసిపి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.


క్రిస్మస్‌లో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ శ్రీనివాస్‌నాయుడు

ఖోఖో టోర్నీ ఏర్పాట్లపై విసి సమీక్ష

ప్రజాశక్తి - కాకినాడ

జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో ఈనెల 9 నుండి 12వ తేదీ వరకు నాలుగురోజుల పాటు నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్-యూనివర్శిటీ ఖో-ఖో (మెన్) టోర్నమెంట్ నిర్వహణా ఏర్పాట్లపై శనివారం ఉపకులపతి జివిఆర్.ప్రసాద రాజు అధికారులతో సమీక్షించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జి.శ్యామ్‌కుమార్ టోర్నమెంట్ నిర్వహణ, క్రీడాకారులకు కల్పిస్తున్న వసతులు తదితర ఏర్పాట్లపై అధికారులకు వివరించారు. ఉపకులపతి ప్రసాదరాజు మాట్లాడుతూ ఆల్ ఇండియన్ యూనివర్శిటీస్ (ఏఐయు), న్యూఢిల్లీ నిర్దేశంతో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో ఈ టోర్నీ మెంట్‌ను విజయవంతంగా నిర్వహించాలన్నారు. టోర్నమెంట్ నిర్వహణకు కమిటీలు కన్వీనర్లతో పాటు సభ్యులను కూడా నియమించామన్నారు. కమిటీలకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలన్నారు. కమిటీలకు ఛైర్మన్‌గా విసి ప్రసాదరాజు, వైస్ ఛైర్మన్ రెక్టార్ కెవి.రమణ, కోఆర్డినేటర్ రిజిస్ట్రార్ ఎల్.సుమలత, కన్వీనర్‌గా డైరెక్టర్ అకడమిక్ ఆడిట్ %ఆ% యుజియస్‌డి ఇన్‌చార్జి డైరెక్టర్ సి.హెచ్. సాయిబాబు, నిర్వహణ కార్యదర్శిగా యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్‌లు వ్యవహరిస్తున్నట్లు రిజిస్ట్రార్ సుమలత తెలిపారు. సమావేశంలో ఓఎస్‌డి డి.కోటేశ్వరరావు, డైరెక్టర్లు, యునిఇఇడి ప్రిన్సిపాల్, ప్రత్యేకాధికారులు, విభాగ అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందుకుంటున్న విజేతలు

'నన్నయ' ఇంటర్ యూనివర్సిటీ క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ స్థానిక డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ (గ్రౌండ్)లో ఆదికవి నన్నయ ఇంటర్ యూనివర్సిటీ క్రీడాపోటీలను శనివారం ప్రారంభమయ్యాయి. శనివారం జరిగిన ఖో ఖో ఈవెంట్‌లో కాకినాడ ఐడియల్ డిగ్రీకళాశాల జట్టు మొదటి స్థానం, రాజమహేంద్రవరం గవర్నమెంట్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాల జట్టు ద్వితీయ స్థానం, ఏలూరు సిఆర్ రెడ్డి కళాశాల జట్టు మూడవ స్థానం సాధించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్ అండ్ పిజి క్యాంపస్ ప్రిన్సిపాల్ కమల కుమారి, ఈస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్ ఖో ఖో అసోసియేషన్ ప్రెసిడెంట్ కోడూరి వీర రామచంద్ర మూర్తి, ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ప్రత్యూష జలగం, పిఠాపురం సూర్యరాయ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ రాజీ, డైరెక్టర్ నూర్జహాన్ బేగం హాజరయ్యారు. యూనివర్సిటీ తరుపున స్పోర్ట్స్ బోర్డు నిర్వహణ కార్యదర్శులు మొహమ్మద్ హబీబ్ బాషా, యూనివర్సిటీ అబ్జర్వర్‌గా ఎ.సత్యనారాయణ వ్యవహరించారు. పిఠాపురం సూర్యరాయ డిగ్రీ కళాశాల యాజమాన్యం కోఆర్డినేటర్ మొహమ్మద్ చాంద్ బాషా అన్ని కళాశాలల విద్యార్థులకు భోజన-వసతి కల్పిస్తూ క్రీడలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

లైంగిక వేధింపులపై విచారణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జి.మేడపాడు జడ్‌పి హైస్కూల్ సోషల్ టీచర్ ఎస్.వెంకటరమణ ప్రవర్తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి శనివారం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆర్‌జె. డేనియల్‌రాజు, బాలికా శిశు అభివృద్ధి అధికారి క్షేమాబాయిలు విచారణ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం జి.మేడపాడులో గడప గడపకు కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబుకు జడ్‌పి పాఠశాల విద్యార్థిని తల్లి సోషల్ టీచర్ ప్రవర్తనపై ఫిర్యాదు చేయడంతో దానిపై ఆయన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు, డిఇఒకు ఫోన్‌ద్వారా సమాచారం ఇచ్చారు. ఈ మేరకు శనివారం పాఠశాలకు చేరుకున్న అధికారుల బృందం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి లిఖిత పూర్వకంగా సమాచారం సేకరించారు. కార్యక్రమంలో ఎంఇఒ వై.శివరామకష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ఆరోపణలపై సామర్లకోట సీఐ కె.దుర్గా ప్రసాద్ పాఠశాల విద్యార్థుల నుండి సమాచారం సేకరించారు.

ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్

ప్రజాశక్తి - పెదపూడి

ప్రజలందరికి స్వచ్ఛమైన తాగునీరు. అందించాలనే లక్ష్యంతో ప్రతి ఇంటికి కుళాయి కనక్షన్ ఏర్పాటు చేస్తున్నామని ఎంఎల్‌ఎ డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి అన్నారు. వేండ్రలో శనివారం జలజీవన్ మిషన్ నిధులు రూ.29.54 లక్షలతో ప్రతి ఇంటికి కుళాయి కనక్షన్, సంపరలో నాడు నేడు పథకంలో రూ.41.75 లక్షలతో పాఠశాల భవన నిర్మాణ పనులకు ఎంఎల్‌ఎ శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కేతా తులసి, జడ్‌పిటిసి పేపకాయల వెంకటలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, సంపర సర్పంచి అద్దంకి మాచరమ్మ, ఎంపీటీసీ సభ్యుడు. ఆదినారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నర్ల సాంబమూర్తి, సొసైటీ డైరెక్టర్ పేపకాయల సూర్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ ఎలుగుబంటి వెంకన్న పాల్గొన్నారు.

పార్కుల నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో రూ 1.40 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులతో ప్రతిపాదించిన రెండు పార్కుల నిర్మాణానికి కాకినాడ సిటీ ఎంఎల్‌ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. స్థానిక శారదా దేవి ఆలయ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 80 అడుగుల రహదారి వద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రిజర్వ్ పోలీస్ లైన్, చీడిలపోర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఈ పార్కులను నిర్మించనున్నారు. కార్యక్రమంలో కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి కుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, ఎడిసిసిహెచ్ నాగ నరసింహారావు, కార్పొరేషన్ ఎస్ఇ పి.సత్య కుమారి, డిఇ సుబ్బారావు, సుంకర విద్యాసాగర్, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి -ముమ్మిడివరం


ఎంఎల్ఎ సతీష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ముమ్మిడివరం నగర పంచాయతీ అభివృద్ధే లక్ష్యమని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ అన్నారు. నగర పంచాయతీ 2023- 24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఎ సతీష్‌కుమార్, ఎంపీ చింతా అనురాధ హాజరయ్యారు. ఎంఎల్‌ఎ సతీష్ కుమార్ మాట్లాడుతూ నగర పంచాయతీలో డ్రెయిన్ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు, అలాగే టౌన్ ప్లానింగ్ విషయంలో ఎవరూ రాజీ పడొద్దు అని నిబంధనలు ప్రకారమే జరగాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవన్ కు రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయించామన్నాయరు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ అభివద్ధి విషయంలో అధికార ప్రతిపక్ష నాయకులు సమస్యలను సభలో చర్చించడం మంచి పరిణామం అన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీకి అభివద్ధికి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశామన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు మరొక రూ.20 లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు హామీ ఇచ్చారు. అంతకు ముందు కౌన్సిల్ సమావేశంలో 2023- 24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రతులు సభలో చదివి వినిపించారు. అనంతరం ఎంపీ చింతా అనురాధన, ఎమ్ఎల్‌ఎ పొన్నాడ సతీష్ కుమార్‌లను నగర పంచాయతీ ఛైర్మన్ తో పాటు వార్డు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ లోవరాజు, వివిధ అధికారులుపాల్గొన్నారు.

మంచుతో ప్రయాణికుల అవస్థలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం


మంచులోని ప్రయాణిస్తున్న వాహనదారులు

మండలంలోని గ్రామాల్లో శనివారం మంచి దుప్పటి కమ్మేసింది. దీంతో ఉదయం 11 గంటల వరకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. రైతులు తమ పండించిన పంటలను రావులపాలెం మార్కెట్ కు తరలించేందుకు అవస్థలు ఎదుర్కొన్నారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులు మంచు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

గోదారి గలగలలు

పెన్షన్... టెన్షన్..

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

అందరూ నూతన సంవత్సర వేడుకల్లో సంతోషంగా ఉండగా సామాజిక పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు మాత్రం విషన్నవదనాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్నారు. పెన్షన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న టెన్షనే దీనికి కారణం. ఒక పక్క జనవరి నుంచి పింఛన్లను పెంచుతున్నామంటూ ప్రకటించిన ప్రభుత్వం.. మరో పక్క నిబంధనల పేరుతో లబ్ధిదారులను తగ్గించే కుట్ర పన్నుతోంది. ఇప్పటికే కొంత మంది లబ్ధిదారులకు నోటీసులు అందించింది. అందులో సవాలక్ష నిబంధనలు పెట్టింది. వాటికి సంబంధించిన పత్రాలు సచివాలయంలో అందిస్తే అర్హత బట్టి పింఛను యథావిధిగా మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాని అధికారుల మాటలు ఎంతవరకూ నమ్మాలో కూడా తెలియని పరిస్థితి పింఛను దారుల్లో నెలకొంది. పింఛన్లను యథావిధిగా కొనసాగించాలంటూ సిపిఎం ఆది నుంచి కోరుతూనే ఉంది. ఈ మేరకు లబ్ధిదారులతో కలిసి ఆందోళనలు సైతం నిర్వహించింది. అధికారులకు వినతిపత్రాలు అందుకుంది. ఇదే సమయంలో వామపక్షేతర మిగిలిన పార్టీలు ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. సామాజిక పింఛన్ల తొలగింపు అధికార వైసిపి నాయకుల్లోనూ గుబులు పుట్టిస్తోంది. గడపగడపకూ మన ప్రభుత్వంలో పాల్గొంటున్న ఆ పార్టీ నాయకులకు ఇప్పుడిప్పుడే పింఛన్ల సెగ తాకుతుంది. రానున్న రోజుల్లో ఈ సెగ మరింత ఎక్కువగా తగిలే అవకాశమూ లేకపోలేదు. దీంతో అధికార పార్టీ నాయకుల్లోనూ పింఛన్ల తొలగింపుపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇప్పటికే కొంత మంది ఇది అధిష్టానం దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో పింఛన్ల పెంపు పథకాన్ని ప్రారంభించేందుకు ఈ నెల 3న రాజమహేంద్రవరానికి సిఎం జగన్ రానున్నారు. దీన్ని విజయవంతం చేసేందుకు వైసిపి శ్రేణులు కష్టపడుతున్నారు. ఈ సభలో పింఛన్ల రద్దుపై ఏదైనా ప్రకటన చేస్తారేమోననే ఆశతో లబ్ధిదారులు ఉన్నారు.

ఉద్యోగ, కార్మికుల నూతనోత్సాహం

సిఐటియు జిల్లా మహాసభల విజయవంతంతో ఉద్యోగ, కార్మికుల్లో నూతనోత్సాహం కనబడుతోంది. ఇప్పటికే కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ జిల్లా మహాసభలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీలు ఏర్పడ్డాయి. వీరందరూ రాష్ట్ర మహాసభ విజయవంతం కోసం ప్రచారంలో నిమగ్నమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లాలో జరగబోయే రాష్ట్ర మహాసభకు వేలాదిగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్ర మహాసభ నేపథ్యంలో శ్రీకాకుళంలో మొదలైన కార్మిక చైతన్య యాత్ర ఇప్పటికే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించింది. ఈ యాత్రకు ఉద్యోగులు, కార్మికులు బ్రహ్మరథం పడుతున్నారు. యాత్రలో భాగస్వాములై ముందుకు కదులుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాటి సాధించుకున్న చట్టాలను కోడ్‌లు మార్చిన విషయం విధితమే. దీంతో ఉద్యోగ, కార్మిక వర్గం తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తోంది. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా బుట్టదాఖలు చేశారు. పోలీసుల సహకారంతో ఉద్యోగ, కార్మిక ఆందోళనలను అణగదొక్కేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు ప్రభుత్వాల విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టేందుకు వర్కింగ్ క్లాస్ సిద్ధమవుతోంది.

తుని టిడిపిలో కలకలం


తుని తెలుగుదేశం పార్టీలో కలకలం మొదలైంది. కొవ్వూరు, నిడదవోలు, రాజమహేంద్రవరంలో నెలకొన్న వర్గపోరుపై అధినేత చంద్రబాబు ఘాటుగా స్పందించిన విషయం విధితమే. అయితే తాజాగా తునిలో ఒంటిమామిడి, కోటనందూరులో ఆ పార్టీ నిర్వహించిన సమావేశాలు చర్చనీయాంశమయవుతున్నాయి. యనమల కుమార్తె రాజకీయ ఆరంగేటం చేస్తారంటూ వచ్చిన వార్తలతో అక్కడ రాజకీయ వేడెక్కింది. దీంతో అక్కడ యనమల సోదరుల మధ్య అగాధం ఏర్పడిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే అక్కడ టిడిపి రెండు గ్రూపులుగా విడిపోయింది. ఎన్నికల వేల టిడిపిలో వర్గపోరు పార్టీకే చేటు అని సీనియర్లు తలల పట్టుకుంటున్నారు. అయితే ఎవరు పోటీ చేసినా ఇక్కడ గెలుపు వైసిపిదే అంటూ అధికార పార్టీ నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో యనమల కుటుంబాన్ని మినహాయించి వేరెవరికైనా సీటి ఇచ్చే యోచనలో అధిష్టానం ఉందనే గుసగుసలు సైతం ఇక్కడ విన్పిస్తున్నాయి. అయితే ఈ మొత్తం పరిణామాలు క్షేత్రస్థాయిలో కేడర్‌ను మరింత అయోమయానికి గురి చేస్తున్నాయి.

ప్రజల పక్షాన పోరాడే పత్రిక 'ప్రజాశక్తి'


నగరంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపి అనురాధ, ఎంఎల్‌ఎ చిట్టిబాబు

ప్రజాశక్తి - యంత్రాగం

ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ఆవిష్కరణల్లో వారు పాల్గొని మాట్లాడారు. విలువలతో కూడిన వార్తలు ఇవ్వడంలో ప్రజాశక్తి ముందుంటుందని కొనియాడారు.


చింతలమోరిలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు


జొన్నాడలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి


నిడదవోలులో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మున్సిపల్‌చైర్మన్, కౌన్సిలర్లు

మామిడికుదురు : ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రజల పక్షాన పోరాడే పత్రిక ప్రజాశక్తి అని అమలాపురం ఎంపీ చింతా అనురాధ, పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు కొనియా డారు. మండలంలోని నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యా లయంలో ప్రజాశక్తి క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. సమస్యలపై మంచి కథనాలను ప్రచురితం చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా నిలబడి ప్రజాశక్తి పని చేస్తుందన్నారు. ప్రజాశక్తి క్యాలెండర్ అత్యంత నాణ్యంగా తీసుకొచ్చారని తెలిపారు. క్యాలెండర్‌ను తమతో ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివద్దే ధ్యేయమని ఎంఎల్‌ఎ తనయుడు కొండేటి వికాస్ పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్కా కష్ణవేణి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ కొమ్ముల సత్యమణి, ఎంపిపిలు కుసుమ వనజకుమారి, దొమ్మేటి వెంకటేశ్వరరావు, నగరం పిఎసిఎస్ చైర్మన్ కె.ఆదిత్య, యువివి.సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.వరలక్ష్మి, నాయకులు రాము, చిన్నబాబు, సర్పంచ్‌లు, ప్రజాశక్తి సిబ్బంది, విలేకర్లు కె.ప్రకాష్, వై.వెంకటేశ్వరరావు, జి.శ్రీనివాస రావు, ఎ.నాగరాజు, అధికారులు పాల్గొన్నారు.

నిడదవోలు : విలువలతో కూడిన పత్రిక ప్రజాశక్తి దినపత్రిక అని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ప్రజాశక్తి-2023 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ యలగడ బాలరాజు మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజాశక్తి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, పువ్వుల రతీదేవి, కామిశెట్టి వెంకటసత్యనారాయణ, గోపిరెడ్డి శ్రీనివాస్, ఉసురుమర్తి జానుబాబు, దాకే అనిల్, కొత్తపల్లి సుప్రియ, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాశక్తి ఏజెంట్ దిడ్ల శ్రీను, విలేకరి ఎల్లే రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజోలు : ఉన్నత విలువలకు కట్టుబడి ఉన్న పత్రిక 'ప్రజాశక్తి' అని రాజోలు ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాద రావు అన్నారు. శుక్రవారం మలికిపురం మండలం చింతలమోరిలో 'ప్రజాశక్తి' 2023 నూతన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాశక్తి పత్రిక ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతూ ఆదరాభిమానాలను పొందిందన్నారు. రానున్న కాలంలో మరింతగా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

ఆలమూరు : అనునిత్యం పేదల పక్షాన పోరాడుతూ, పేదల సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నా ప్రజాశక్తి దినపత్రిక పేదల పక్షపాతి అని, ఇది అందరికీ ఆదర్శనీయమని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని జొన్నాడ రైతు కల్యాణ మండపంలో ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తనవంతు కషి చేస్తున్న 'ప్రజాశక్తి' సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, జడ్‌పిటిసి సభ్యులు తోరాటి సీతా మహాలక్ష్మి, సర్పంచులు వనం చిన్నావతి జార్జిబాబు, గుణ్ణం రాంబాబు, ఎంపిడిఒ జాన్ లింకన్, తహశీల్దార్ లక్ష్మీపతి, ప్రజాశక్తి సిబ్బంది, విలేకర్లు కె.ప్రకాష్, గనిరాజు, బాబులు, ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

27 నుండి లోకేష్ పాదయాత్ర

ప్రజాశక్తి - కాకినాడ

నారా లోకేష్ యువకులను ప్రత్యక్షంగా కలిసేందుకు ఈ నెల 27న పాదయాత్ర ప్రారంభిస్తున్నారన్నారని కాకినాడసిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులకు తెలియజేశారు. ఐటీ రంగం బలోపేతానికి ఉమ్మడి రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు యువత వెళ్లకుండా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని రంగాలు డీలా పడ్డాయ న్నారు. అందులో యువత ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. ప్రతి నియోజకవర్గంలో యువతను మేల్కొలిపేందుకు యువగళం పేరుతో నారా లోకేష్ 4వేల కిలోమీటర్లు, 400రోజులు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తారన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు బహిరంగ సభ పెడితే చోటు చేసుకున్న సంఘటన బాధాకరమని విచారం వ్యక్తం చేశారు కార్యక్రమంలో డా.చప్పిడి వెంకటేశ్వరరావు, నసింహదేవర విశ్వనాద్, కాకరపల్లి చలపతి రావు, వివై దాస్ కొల్లబత్తుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టిడిపి శ్రేణులు

యువగళంతో టిడిపి మరింత బలోపేతం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

యువగళంతో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుం దని టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు అన్నారు. ఈ మేరకు ఆయన ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద యువగళం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ యువగళం పేరుతో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 నుండి నిర్వహించ నున్న పాదయాత్రకు సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు

పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి

ప్రజాశక్తి - అమలాపురం


మాట్లాడుతున్న రుద్రరాజు

ఎపిలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తానని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. ఆయన పిసిసి అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత తొలి సమావేశం వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ అధ్యక్షతన అమలాపురం షాధీఖాన్‌లో శనివారం నిర్వహించారు. అనంతరం రుద్రరాజును ఘనంగా సత్కరించారు. పిసిసి నాయకులు జంగా గౌతమ్, క్రిస్ట్ ఫర్ తిలక్ ,సుంకర పద్మశ్రీ, కెబిఆర్.నాయుడు, రుత్తల శ్రీ రామ మూర్తి,నాగ మధు ఆయితా బత్తుల సుభాషిణ తదితరులు పాల్గొన్నారు.

యువగళం విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-రాజోలు

నారా లోకేష్ ఆధ్వర్యంలో ఈ నెల 27న చేపట్టనున్న యువగళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకట రమణ పిలుపునిచ్చారు. శనివారం రాజోలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమణ మాట్లాడుతూ వైసిపి అధికారం చేపట్టాక రాష్ట్రంలో అన్ని వర్గాలు నిర్వీర్యమయ్యాయన్నారు.

కందుకూరు ఘటన దురదృష్టకరం

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి అధినేత చంద్రబాబు ఇటీవల నిర్వహించిన బహిరంగ సభలో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఆ పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కందుకూరులో జరిగిన సంఘటనపై ధర్మపాల్ మాట్లాడారు. ప్రజలు ప్రస్తుత ప్రభుత్వ పాలన పోవాలని, మళ్ళీ చంద్రబాబు రావాలని ఆలోచనలో వారి బాధలు వినడానికి ఆయన ఆ ప్రాంతానికి వచ్చారన్నారు. ఆ ఆనందంతో అభిమానులు అధిక సంఖ్యలో రావడంతో అనుకోకుండా కందుకూరులో ఆసంఘటన జరిగిందన్నారు. దాన్ని రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు


కేక్ కట్ చేస్తున్న నారాయణమూర్తి సోదరులు. అభిమానులు

ఘనంగా ఆర్.నారాయణమూర్తి పుట్టిన రోజు

ప్రజాశక్తి- రౌతులపూడి

సినీ నటుడు దర్శకనిర్మాత ఆర్ నారాయణ మూర్తి పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగ్రామమైన మల్లంపేటలో ఆయన కుటుంబ సభ్యులు అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు అలాగే పేదలకు దుస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఆయన సోదరులు రెడ్డి బుల్లి అబ్బాయి, రామకృష్ణ, అభిమానులు పాలుపర్తి తాతాజీ.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

'శృంగార వల్లభుని'కి రూ 1.7లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శ్రీశృంగార వల్లభ స్వామి ఆలయాన్ని అధిక సంఖ్యలో యాత్రికులు దర్శించుకున్నారని ఆలయ ఇఒ పులి నారాయణ మూర్తి తెలిపారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్ల ద్వారా రూ 1,30,300, అన్నదానం విరాళాల ద్వారా రూ 44,136 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు దేవస్థానం తరుపున ఉదయం పులిహోర ప్రసాదం, మధ్యాహ్నం మహా అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్,స్వచ్ఛంద సేవకులు,గ్రామస్తులు, సిబ్బంది కృష్ణ, మోహన్ రావు సత్యనారాయణ, అంజనీ కుమార్ సేవలందించారన్నారు.

రోడ్లపై చెత్త వేస్తే చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్తను నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపక్కన వేస్తే ఆయా వాహనాలను సీజ్ చేస్తామని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగ నర్సింహారావు హెచ్చరించారు. శనివారం ఆయన స్థానిక 9వ డివిజన్ దుమ్ములపేట సమీపంలోని కూరల మార్కెట్‌లో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. సమీపంలోని రోడ్ల పక్కన భవన నిర్మాణ వ్యర్థాలు, ఇతర చెత్తను తీసుకొచ్చి వేయడాన్ని గుర్తించారు. ఇకపై సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని, ఇష్టానుసారం వ్యర్థాలను రోడ్ల పక్కన పడవేసే లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాలను సీజ్ చేయడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ° ఆయన వెంట శానిటరీ సూపర్ వైజర్ జిలానీ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

వాకతిప్ప గ్రామానికి చెందిన గోనెల శాంతి స్వరూప్ శనివారం సాయంత్రం గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శాంతి స్వరూపు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుమస్తాగా పనిచేస్తున్నాడు. కార్యదర్శి రమణ మందలించాడని, కొండవరం గ్రామానికి చెందిన చెలికాని జగదీష్‌తోగొడవ పడడంతోపంట పొలాల మధ్యలోకి వెళ్లి తీవ్ర మనస్థాపానికి గురయ్యానని గడ్డి మందు తాగుతూ స్నేహితులతో వీడియో కాల్‌లో చెప్పి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్నేహితులు 108లో కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు .

పలు దుకాణాల్లో చోరీలు

ప్రజాశక్తి- రౌతులపూడి

రౌతులపూడిలో శుక్రవారం రాత్రి పలు దుకాణాలలో చోరీ జరిగింది. శ్రీకృష్ణుడి ఆలయం వద్ద ఓ పాన్‌షాపులో, సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న దుకాణం వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద దుకాణంలోనూ, గిడజం వెళ్లే రహదారి వద్ద ఉన్న దుకాణంలోనూ చోరీలు జరిగాయి. శనివారం కోటనందూరు, అన్నవరం పోలీసులు చోరీకి పాల్పడిన దుకాణాలను పరిశీలించి, సిసి ఫుటేజ్‌లో చోరీకి పాల్పడిన వ్యక్తి వివరాలను సేకరించారు.